క్లుప్తంగా

జెడ్పీలో ఆర్వో ప్లాంట్ ప్రారంభం



నిజామాబాద్‌నాగారం: నగరంలోని జెడ్పీ కార్యాలయానికి డాక్టర్ బీఎస్‌రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ. 1లక్ష నిధులతో మినరల్ వాటర్ ప్లాంట్‌ను అందజేశారు. శనివారం జెడ్పీ చైర్మన్ దాదాన్నగారి విఠల్‌రావు ప్లాంట్‌ను ప్రారంభించారు. జెడ్పీ సీఈఓ గోవింద్, డిప్యూటీ సీఈవో సుందర వరదరాజన్, విద్యుత్ శాఖ ఎస్‌ఈ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాల ఆవిష్కరణ



నిజామాబాద్‌నాగారం: నగరంలోని ఆర్‌అండ్‌బీ గెస్ట్‌హౌజ్‌లో శనివారం మాదిగల యుద్ధభేరి సభ కరపత్రాలను ఎమ్మార్పీఎస్ టీఎస్ ప్రతినిధులు శ్రీనివాస్, గుండారం మోహన్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. నవంబర్ 23న హైదరాబాదులో మాదిగల యుద్ధభేరి నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజలు కార్యక్రమానికి తరలివచ్చి జయంప్రదం చేయాలని కోరారు. నాయకులు చిలుముల పోసాని, మోతే భూమన్న, దేవన్న, సాయిబాబా, సుధాకర్, సాయిలు, మోహన్, వినయ్, రాజేశ్వర్, మల్లేష్, గుండారం తదితరులు పాల్గొన్నారు.

చలో కలెక్టరేట్‌ను జయప్రదం చేయండి



ఖలీల్‌వాడి: తమ సమస్యల పరిష్కారం కోసం మున్సిపల్ కార్మికులు సోమవారం చేపట్టిన చలో కలెక్టరేట్‌ను జయప్రదం చేయాలని తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్‌టీయూ) జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ పేర్కొన్నారు. నగరంలో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. నాయకులు రాజేశ్వర్, గోవర్ధన్, శివకుమార్, కిరణ్, కళావతి, రవి, లక్ష్మి, శంకర్ పాల్గొన్నారు.

11న దేశ వ్యాప్త ఆందోళనలు



ఖలీల్‌వాడి: గ్రామీణ ఉపాధిహామీ చట్టాని కాపాడుకోవడానికి 11న దేశవ్యాప్తంగా ఆందోళనలు నిర్వహించనున్నట్లు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రసాద్ పేర్కొన్నారు. నాందేవ్‌వాడలోని సంఘ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఆందోళనల్లో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని, జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. నాయకులు పెద్ద వెంకటరాములు, గోళం లక్ష్మి, శశికళ, నర్రా శంకర్, రాజేశ్వరి, కళ, చంద్రకాంత్, లక్ష్మీనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

జీజీహెచ్ సూపరింటెండెంట్‌కు అవార్డు ప్రదానం



ఖలీల్‌వాడి: నగరంలోని కలెక్టరేట్‌లో శనివారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, న్యాయ సేవా సదన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం(మ్యాడుల్‌క్యాంపు) నిర్వహించారు. ఈసందర్భంగా వైద్య సామాజిక రంగాలలో ఉత్తమ సేవలు అందించినందుకుగాను ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి సూపరింటెండెంట్ ప్రతిమరాజ్‌కు ఉత్తమ అవార్డు అందుకున్నారు. రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ కార్యనిర్వాహక చైర్మన్, హైకోర్టు న్యాయమూర్తి సామ్‌కోషి ఆమెకు అవార్డును అందజేశారు.

నాగారం జెండాగల్లీ పాఠశాల తనిఖీ

నిజామాబాద్‌అర్బన్: నాగారంలోని 300 క్వాటర్స్‌లోని జీపీఎస్ జెండాగల్లీ పాఠశాలను కోటగల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వాసుదేవరావు శనివారం తనిఖీ చేశారు. పాఠశాల రికార్డులను పరిశీలించారు. ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్‌శాఖలో ఉద్యోగులే కూలీలు!

- కరెంట్‌వైర్లపై చెట్ల కొమ్మలు నరికివేత
- ఇంప్రెస్ట్ నిధులు పక్కదారి!




నగర శివారులో కరెంట్‌వైర్లపై ఉన్న చెట్ల కొమ్మలను తొలగిస్తున్న విద్యుత్‌శాఖ ఉద్యోగులు

నిజామాబాద్‌నాగారం: విద్యుత్‌శాఖలో ఉద్యోగులే కూలీలు అయ్యారు. కరెంట్ వైర్లపై చెట్ల కొమ్మలు తొలగించడానికి అధికారులు కూలీలతో పనులు చేయించాలి. కానీ నగరంలో ఉద్యోగులతోనే అధికారులు పనులు చేయించిన ఘటన శనివారం వెలుగులోకి వచ్చింది. జానకంపేట్‌లోని 33కేవీ ఫీడర్ లైన్లపై చెట్ల కొమ్మలు తొలగించడానికి విద్యుత్ అధికారులు ఉద్యోగులతో పనులు చేయించారు. సబ్‌స్టేషన్ల మరమ్మతులు, చెట్లపై కొమ్మలు తొలగించడానికి విద్యుత్‌శాఖ నుంచి ప్రతి నెల ఇంప్రెస్ట్ నిధులు జిల్లాలోని ఆయా సెక్షన్లకు సంబంధించి ప్రతి ఏఈ, ఏడీఈలకు ఇస్తున్నారు. ఇట్టి నిధులతో కూలీలు పెట్టి పనులు చేయించి బిల్లులు పెట్టి నిధులు డ్రా చేసుకోవాల్సి ఉంటుంది. అలా కాకుండా అధికారులు ఉద్యోగులతో పనులు చేయించి ఇంప్రెస్ట్ నిధులను జేబులో వేసుకుంటున్నారని ఆరోపిస్తున్నారు.

కిందిస్థాయి సిబ్బందితో ఎల్‌సీలు..

నిబంధనల ప్రకారం 33కేవీ ఫీడర్‌లు, లైన్‌లకు సంబంధించి ఎల్‌సీని ఏడీఈ మాత్రమే తీసుకోవాలి. కానీ వారు కిందిస్థాయి సిబ్బందితో ఎల్‌సీలు తీసుకోవాలని ఆదేశించారు. అందులో భాగంగానే శనివారం ఏడీఈకి బదులుగా ఫోర్‌మెన్ ఎల్‌సీ తీసుకోని ఉద్యోగులతో పనులు చేయించడంతో ఏదైనా ప్రమాదం జరిగితే బాధ్యత ఎవరు వహిస్తారని తోటి ఉద్యోగులు ఆవేదన చెందుతున్నారు. గతంలో ఏడీఈ బదులుగా ఏఈ 33కేవీ లైన్ ఎల్‌సీ తీసుకుంటే జిల్లా అధికారి ఏడీఈకి మెమో ఇచ్చిన విషయం తెలిసిందే. ఇలా ఏడీఈ పర్యవేక్షణ చేయించాల్సి ఉన్నా తమకేమి తెలియన్నట్లు వ్యవహారించడంపై పలు అనుమానాలు తావిస్తుంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి సరైన పద్ధతిలో పనులు జరిగేలా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

నా దృష్టికి రాలేదు..

సబ్‌స్టేషన్‌ల మరమ్మతులు, విద్యుత్‌వైర్లపై చెట్ల కొమ్మలు తొలగించడానికి సదరు సెక్షన్‌లకు సంబంధించి ఏఈ, ఏడీఈలకు ప్రతినెలా ఇంప్రెస్ట్ నిధులు శాఖ నుంచి వస్తాయి. విద్యుత్‌శాఖలో ఉద్యోగులతో కాకుండా కూలీలతో పనులు చేయించాలి. 33కేవీ ఫీడర్, లైన్‌లకు సంబంధించి ఎల్‌సీలు సైతం ఏడీఈ మాత్రమే తీసుకోవాలి. నా దృష్టికి రాలేదు. వస్తే కచ్చితంగా పరిశీలించి చర్యలు తీసుకుంటాం.

–రవీందర్,
విద్యుత్‌శాఖ ఎస్‌ఈ, నిజామాబాద్

కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం



కార్యక్రమంలో మాట్లాడుతున్న భూపతిరెడ్డి

సిరికొండ: రాష్ట్రంలో వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని మాజీ ఎమ్మెల్సీ, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ భూపతిరెడ్డి అన్నారు. మండలంలోని మెట్టుమర్రితండాలో బీఆర్‌ఎస్, బీజేపీల నాయకులు శనివారం భూపతిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ గ్యారంటీ పథకాలపై ప్రజల నుంచి మంచి స్పందన వస్తోందని పేర్కొన్నారు. బీఆర్‌ఎస్ పాలన పూర్తిగా అవినీతిమయంగా మారిందన్నారు. నాయకులు బాకార రవి, ముప్ప గంగారెడ్డి, సంతోష్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, నరేష్, ఎర్రన్న, భూషణ్ రెడ్డి, మల్లేష్, సంతోష్, జనార్దన్, రమేష్, ప్రసాద్, సామేల్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధమా!

ధర్పల్లి: బీఆర్‌ఎస్ ప్రభుత్వ పాలనలో నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిపై ప్రజాకోర్టులో బహిరంగ చర్చకు సిద్ధమా! అని మాజీ ఎమ్మెల్సీ భూపతిరెడ్డి బీఆర్‌ఎస్ నాయకులకు సవాల్ విసిరారు. మండల కేంద్రంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ హయాంలోనే అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని పేర్కొన్నారు. తెలంగాణలో కేసీఆర్ కుటుంబ పాలన కొనసాగుతుందని, వారి కుటుంబాలు తప్పా సామాన్య ప్రజలు ఎవరు లబ్ధిపొందలేదని పేర్కొన్నారు. బీఆర్‌ఎస్ మాయమాటలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని, బీఆర్‌ఎస్‌ను ప్రజలు తరిమికొట్టే రోజులు దగ్గర పడ్డాయని ఎద్దేవా చేశారు. ఆర్మూర్ బాలరాజ్, చెలిమెల నర్సయ్య, సుభాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఓటమి భయంతోనే అసత్య ఆరోపణలు



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ అరికెల నర్సారెడ్డి

సిరికొండ: బీఆర్‌ఎస్ నాయకులు ఓటమి భయంతోనే కాంగ్రెస్ పార్టీపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని మాజీ ఎమ్మెల్సీ అరికెల నర్సారెడ్డి అన్నారు. మండల కేంద్రంలో శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బీఆర్‌ఎస్ తొమ్మిదేళ్ల పాలనలో ఎలాంటి అభివృద్ధి చేయలేనందున ఎమ్మెల్యేలను గ్రామాల్లోకి వస్తే అడ్డుకుంటున్నారని తెలిపారు. ఇప్పటివరకు ఏం చేశారో చెప్పకుండా కొత్తగా శంకుస్థాపనలకు తెరలేపారని విమర్శించారు. దళితబంధులో 30శాతం కమీషన్ తీసుకుంటున్నారని ఆరోపించారు. బీఆర్‌ఎస్ పాలనతో ప్రజలు విసిగిపోయారని, కాంగ్రెస్‌ను గెలిపించడానికి సిద్ధమయ్యారని ఆయన అన్నారు. బీజేపీ, బీఆర్‌ఎస్, ఎంఐఎం మూడు పార్టీలు ఒక్కటేనని, అందుకే పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని పేర్కొన్నారు. పీసీసీ ఉపాధ్యక్షుడు తాహెర్‌బిన్ హందాన్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పాలనలోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. నాయకులు నరేష్, భూషణ్‌రెడ్డి, రాజారెడ్డి, రమేష్, రాంరెడ్డి, దిగంబర్, గంగారెడ్డి పాల్గొన్నారు.

అర్హులందరికీ దళితబంధు ఇవ్వాలి



సిరికొండ: దళితబంధు పథకాన్ని అర్హులందరికీ అందించాలని మండలంలోని వివిధ గ్రామాల దళితులు డిమాండ్ చేశారు. ఈమేరకు మండలకేంద్రంలో శనివారం గడ్కోల్, కొండాపూర్, సిరికొండకు చెందిన దళితులు రాస్తారోకో చేశారు. కమీషన్లు తీసుకొని దళితబంధును అమ్ముకోవడం దారుణమన్నారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా వారు నినాదాలు చేశారు. అనంతరం తహసీల్దార్ రవీందర్‌రావుకు వారు వినతిపత్రం అందజేశారు. ధర్నా చేస్తున్న వారికి మాజీ ఎమ్మెల్సీ అరికెల నర్సారెడ్డి, నాయకులు నరేష్, గంగారెడ్డి, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పిప్పెర సంజీవ్ సంఘీభావం తెలిపారు.

యువకులకు క్రికెట్ కిట్ల పంపిణీ



జక్రాన్‌పల్లి: మండలంలోని అర్గుల్‌లో యూత్ సభ్యులకు క్రికెట్ కిట్లను మాజీ జెడ్పీటీసీ సురేష్ బుజ్జీ శనివారం పంపిణీ చేశారు. బీఆర్‌ఎస్ నాయకులు జైపాల్‌రెడ్డి, ప్రదీప్, కొక్కెర సుధాకర్, సాయన్న, భూపేందర్, యువజన సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

ఆరోగ్య ఉపకేంద్రం పనులు ప్రారంభం



సిరికొండ: మండలంలోని గడ్కోల్ గ్రామంలో ఆరోగ్య ఉపకేంద్రం భవనం నిర్మాణ పనులను జెడ్పీటీసీ మాన్‌సింగ్ శనివారం ప్రారంభించారు. సర్పంచ్ దేవాగౌడ్, ఎంపీటీసీ గంగారం, సొసైటీ వైస్ చైర్మన్ రాములు తదితరులు పాల్గొన్నారు.

గొర్రెల యూనిట్ల పంపిణీ



సిరికొండ: మండలంలోని న్యావనంది గ్రామంలో పలువురు లబ్ధిదారులకు శనివారం గొర్రెలను సర్పంచ్ కన్క శ్రీనివాస్ పంపిణీ చేశారు. పశు వైద్యాధికారి బాబురావు, సిబ్బంది చంద్రశేఖర్, శ్రీనివాస్, యాదవులు పాల్గొన్నారు.

చేప పిల్లల విడుదల



సిరికొండ: మండల కేంద్రంలోని ఎల్లమ్మ చెరువులో ప్రభుత్వం సరఫరా చేసిన చేపపిల్లలను సర్పంచ్ ఎన్నం రాజారెడ్డి శనివారం విడుదల చేశారు. కార్యక్రమంలో మత్స్యకారులు తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం ఇంటినుంచే తీసుకరావాలి!

మోపాల్: నగర శివారులోని బోర్గాం(పి) జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులు సోమవారం నుంచి మధ్యాహ్న భోజనాన్ని ఇంటినుంచే తెచ్చుకోవాలని హెచ్‌ఎం శంకర్ శనివారం పేర్కొన్నారు. మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వాహకులు సమ్మె నేపథ్యంలో గత కొన్ని రోజులుగా ప్రైవేట్ వ్యక్తుల ద్వారా భోజనాన్ని అందించామని తెలిపారు. ప్రస్తుతం వారు కూడా సహకరించకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని, కావున విద్యార్థులు సోమవారం నుంచి టిఫిన్‌బాక్సులు తెచ్చుకోవాలని సూచించారు.

బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడిని కలిసిన నాయకులు

నిజామాబాద్‌నాగారం: హైదరాబాద్‌లో శనివారం బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను జిల్లా పార్టీనాయకులు నీరడి లక్ష్మన్ తదితరులు కలిశారు. జాఫర్ విలయతి, శ్యామ్ తదితరులున్నారు.

హైజిన్ కిట్స్ పంపిణీ



నిజామాబాద్‌నాగారం: నగరంలోని కసాబ్‌గల్లి ప్రభుత్వ బాలికల పాఠశాలలో శనివారం విద్యార్థులకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో హైజిన్ కిట్స్ అందజేశారు. జిల్లా రెడ్‌క్రాస్ చైర్మన్ బుస్స ఆంజనేయులు, సభ్యులు తోట రాజశేఖర్, రవీందర్, నరాల సుధాకర్, లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



ఇందల్వాయి: ఇందల్వాయికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు తోట రాజన్న భార్య చనిపోవడంతో ఆయన కుటుంబాన్ని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నగేష్‌రెడ్డి శనివారం పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రూరల్ నియోజకవర్గంలో బీఆర్‌ఎస్ ప్రజా ప్రతినిధులు చేసే ప్రారంభోత్సవాలు,కుల సంఘాలకు ఇచ్చే ప్రొసీడింగ్ కాపీలు అన్ని ఎన్నికల జిమ్మిక్కులే అని విమర్శించారు. యకులు వెంకట్‌రెడ్డి, సుధాకర్, ఎల్‌ఐసీ గంగాధర్, లక్ష్మి, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో పలువురి చేరిక

నిజామాబాద్‌రూరల్: జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ నివాసంలో శనివారం రూరల్ మండలం మాధవనగర్‌కు చెందిన బీజేపీ నాయకులు బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. వీరికి జెడ్పీటీసీ బాజిరెడ్డి జగన్ బీఆర్‌ఎస్ కండువా కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు.నాయకులు శ్రీకాంత్ చౌదరి, యాదగిరి గౌడ్, మల్లెపూల నరసింహచారి పాల్గొన్నారు.

బతుకమ్మ చీరల పంపిణీ



సిరికొండ: మండల కేంద్రంలో మహిళలకు బతుకమ్మ చీరలను సర్పంచ్ యెన్నం రాజారెడ్డి శనివారం పంపిణీ చేశారు. వార్డు సభ్యులు గంగాధర్, మహిళా సమాఖ్య మండలాధ్యక్షురాలు గోదావరి, మురళి, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

ఆశావర్కర్ల డిమాండ్లను నెరవేర్చాలి

మోపాల్(నిజామాబాద్‌రూరల్): ఆశా వర్కర్ల న్యాయమైన డిమాండ్లపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించి, నెరవేర్చాలని సీపీఐ (ఎంఎల్) ప్రజా పంథా జిల్లా నాయకుడు సాయాగౌడ్ డిమాండ్ చేశారు. మండలకేంద్రంలో ఆశావర్కర్లు చేపట్టిన సమ్మెకు శనివారం ఆయన మద్దతు తెలిపారు. ఈసందర్భంగా సాయాగౌడ్ మాట్లాడుతూ.. ఆశావర్కర్లకు పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని, గౌరవ వేతనం రూ.26వేలు చెల్లించాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, రూ.10లక్షల బీమా సౌకర్యం కల్పించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో కార్మిక సంఘాల నాయకులు, మండలంలోని ఆశావర్కర్లు సంగీత, లక్ష్మి, సులోచన, రేణుక, సునీత, సుజాత, లలిత, సుమలత, రాణి, తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్‌కు తరలిన మున్సిపల్ కార్మికులు

నిజామాబాద్‌నాగారం: హైదరాబాద్‌లో శనివారం ఏఐటీయూసీ మున్సిపల్ స్టాఫ్ అండ్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో చేపట్టిన మహాధర్నాకు నగరంలోని మున్సిపల్ కార్మికులు తరలివెళ్లారు. ఈసందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓమయ్య జెండా ఊపి వాహనాల ర్యాలీని ప్రారంభించారు.

అన్నివర్గాల ప్రజల అభివృద్ధే లక్ష్యం



కుల సంఘాలకు నిధుల ప్రొసీడింగ్ కాపీలు అందజేస్తున్న అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేశ్‌గుప్తా

- నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేశ్‌గుప్తా
- కులసంఘాలకు నిధుల ప్రొసీడింగ్స్ అందజేత

నిజామాబాద్‌నాగారం: రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల అభివృద్ధే లక్ష్యంగా బీఆర్‌ఎస్ ప్రభుత్వం కృషి చేస్తోందని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేశ్‌గుప్తా పేర్కొన్నారు. నగరంలోని అర్బన్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శనివారం ఆయన వివిధ కుల సంఘాల కమ్యూనిటీ హాల్‌ల నిర్మాణం కోసం నిధుల ప్రొసీడింగ్ పత్రాలను ఆయా సంఘాల సభ్యులకు అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాబోయే ఎన్నికల్లో బీఆర్‌ఎస్ గెలుపు ఖాయమన్నారు. నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యేకు వివిధ సంఘాల సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ, కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే నగరంలోని ఖలీల్‌వాడీలో కొనసాగుతున్న సమీకృత మార్కెట్, కళా భారతి నిర్మాణ పనులను పరిశీలించారు. పనుల పురోగతి గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు.



ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న పేపర్ ఏజెంట్స్

ఎమ్మెల్యేకు వినతి..

రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో తమకు అవకాశం కల్పించాలని నిజామాబాద్ అర్బన్ డైలీ న్యూస్ పేపర్ ఏజెంట్స్ అండ్‌బాయ్స్ అసోసియేషన్ డిమాండ్ చేశారు.ఈమేరకు వారు శనివారం అర్బన్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే గణేశ్ గుప్తాకు వినతిపత్రం అందజేశారు. నాయకులు రణం రవీందర్‌గౌడ్, కార్యదర్శి మామిడాల శ్రీకాంత్, కోశాధికారి కస్తూరి శంకర్, ఉపాధ్యక్షులు రాజగోపాల్, మధుసూధన్‌రావు, రమేష్, నవీన్ కుమార్, కార్యదర్శి సాయికుమార్, సాయినాథ్, సభ్యులు పాల్గొన్నారు.

పారదర్శకంగా 'డబుల్' లబ్ధిదారుల ఎంపిక



ఇందల్వాయిలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్

ఇందల్వాయి: మండలంలో డబుల్ బెడ్‌రూం ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా చేపట్టామని, ఇళ్లు రాని పేదలకు త్వరలో ఇళ్లు నిర్మించి అందజేస్తామని రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ పేర్కొన్నారు. ఇందల్వాయి గ్రామంలో నిర్మించిన 48 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను శనివారం ఎమ్మెల్యే ప్రారంభించి లబ్ధిదారులకు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలు అభివృద్ధి వైపు ఉండాలని ప్రతిపక్షాల తప్పుడు ప్రచారాలని నమ్మవద్దన్నారు. లబ్ధిదారుల పేర్లు చదివే సమయంలో పలువురు పేదలందరికీ న్యాయం చేయాలని నిరసన తెలిపారు. పోలీసులు వారించడంతో వారు శాంతించారు. అనంతరం వివిధ కులసంఘాలకు నిధుల ప్రొసీడింగ్ పత్రాలను ఎమ్మెల్యే అందజేశారు. మాజీ ఎమ్మెల్సీ వీజీ గౌడ్, జెడ్పీటీసీలు సుమనరెడ్డి, బాజిరెడ్డి జగన్, ఐడీసీఎంఎస్ చైర్మన్ సంబారిమోహన్, ఎంపీపీ రమేష్ నాయక్, వైస్ ఎంపీపీ అంజయ్య, బీఆర్‌ఎస్ నాయకులు దాసు, గోవర్ధన్‌రెడ్డి, పాశంకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎండీఎం కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



ఖలీల్‌వాడి: రాష్ట్ర ప్రభుత్వం స్పందించి మధ్యాహ్న భోజన(ఎండీఎం) కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కార్మిక సంఘ నాయకుడు గోవర్ధన్ డిమాండ్ చేశారు. ఈమేరకు కార్మికులు నగరంలో చేపట్టిన సమ్మె శనివారం 10వ రోజు కొనసాగింది. ఈసందర్భంగా వారు ధర్నా చౌక్ వద్ద రోడ్లపై వంటా–వార్పు చేసి ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు చామంతి లక్ష్మి, నాయకులు పాల్గొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	59,300	వెండి (కిలో)	72,800
22 క్యారెట్స్	54,667	– నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు (రూ.)


చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్స్‌డ్	200
		లైవ్	180
స్కిన్‌లెస్	260	మటన్	800

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	5	10	గాజరుగడ్డ	30	50
బెండకాయ	30	50	పచ్చిమిర్చి	35	60
బీరకాయ	30	50	దోసకాయ	20	40
దొండకాయ	20	40	ఆలుగడ్డ	17	30
జిర్నికాయ	50	75	గోబిగడ్డ	10	20
కాకరకాయ	30	60	గోబిపువ్వు	40	60
వంకాయ	40	60	బీట్‌రూట్	30	60
పాలకూర	50	70	కరివేపాకు	40	60
మెంతికూర	70	90	చామగడ్డ	40	60
కొత్తిమీర	80	100	గోరుచిక్కుడు	35	60
పుదీనా	50	70	చిక్కుడుకాయ	60	80
క్యాప్సికం	40	60			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	మాడ్-2023-(తెలుగు)-10.35, 10.30 : స్కంద(తెలుగు)-1.20,7.25 రూల్స్ రంజన్(తెలుగు)-4.25
స్క్రీన్-2	చిన్న(తెలుగు)-10.40,4.30 మాడ్-2023(తెలుగు)-1.40 జవాన్(హిందీ)- 7.20 మిషిన్ రాణిగంజ్(హిందీ)-10.30
స్క్రీన్-3	చిన్న(తెలుగు)-1.30 10.30 మామా మశ్చీంద్ర(తెలుగు)- 4.30 రూల్స్ రంజన్(తెలుగు)- 7.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	మిషిన్‌రాణిగంజ్(హిందీ)-10.00, 10.25 మామా మశ్చీంద్ర(తెలుగు)-1.00 మాడ్(తెలుగు)-4.10 జవాన్(హిందీ)- 7.00
స్క్రీన్-2	ది క్యార్బిస్ట్(ఇంగ్లీష్)-1.00 స్కంద(తెలుగు)- 3.35 మామా మశ్చీంద్ర(తెలుగు)-7.05 మాడ్(తెలుగు)-10.15
స్క్రీన్-3	ది క్యార్బిస్ట్(ఇంగ్లీష్)-10.35 చిన్న(తెలుగు)-1.10 మిషిన్ రాణిగంజ్(హిందీ)-4.10
స్క్రీన్-4	రూల్స్ రంజన్(తెలుగు)-10.00 800(తెలుగు)-1.20 మంత్ ఆఫ్ మధు(తెలుగు)-4.40 ది క్యార్బిస్ట్(ఇంగ్లీష్)-7.40 స్కంద(తెలుగు)-10.15
దేవి	మాడ్ (తెలుగు)-11.15 2.15 రూల్స్ రంజన్(తెలుగు)-6.00 9.15
నటరాజ్	చిన్న (తెలుగు)
లలితామహల్	మామా మశ్చీంద్ర(తెలుగు)-11.15 6.15
	చంద్రముఖి-02 (తెలుగు)-2.15, 9.15
విజయ్	స్కంద (తెలుగు)